PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 04-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 124 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## నేటి నుండి రెండో 'ఉద్యాన్ ఉత్సవ్' ప్రదర్శన

**నమస్తే ఇందూర్, హైదరాబాద్, 2 జనవరి, 2026:** ప్రజా భాగస్వామ్యం, పర్యావరణ స్పృహను ప్రోత్సహించే ప్రయత్నాల్లో భాగంగా భారత రాష్ట్రపతి శీతాకాల నివాసమైన రాష్ట్రపతి భవన్‌లో నేటి నుండి 11వ తేదీ వరకు 'ఉద్యాన్ ఉత్సవ్' రెండవ ప్రదర్శన జరగనుంది. రాష్ట్రపతి నిలయాలను పౌర భాగస్వామ్యానికి, పర్యావరణ స్పృహకు కేంద్రాలుగా మార్చాలనే గౌరవ భారత రాష్ట్రపతి ఆకాంక్ష మేరకు ఈ ఉత్సవం నిర్వహిస్తున్నారు. దీనిని రాష్ట్రపతి నిలయం ఆధ్వర్యంలో వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహిస్తుండగా.. 'మేనేజ్' సహకారం అందిస్తోంది. 'ఉద్యాన్ ఉత్సవ్ 2026'లో సుమారు 120 ప్రదర్శకులతో 50 నేపథ్య స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇవి వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తులకు వేదికగా నిలుస్తాయి. ఇక్కడ సందర్శకులు

3లో

### దేశంలో పెరుగుతున్న వైట్ కాలర్

# ఉగ్రవాదం

- దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విద్యావంతులు
- ఈ ధోరణి చాలా ఆందోళనకరమంటూ రాజ్నాథ్ సింగ్ వ్యాఖ్యలు



దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని

## వాట్సాప్ లో 'న్యాయ సేతు'

- సామాన్యుడి ముంగిట ఉచిత న్యాయ సేవలు
- ఇకపై కోర్టులు, లాయర్ల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా చర్యలు
- 'సులభ న్యాయం' అనే నినాదంతో ఈ
- ప్లాటా్‌రేమ్ రూపకల్పన
- ప్రారంభించిన కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్



### నగరంలో ప్రాజెక్టులన్నీ

# నిజాంలవే

- అవే ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి - గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదు - ప్రపంచ దేశాలతో పోటీపడేలా నగరాన్ని తీర్చిదిద్దిన నిజాంలు - వారు చేసిన అభివృద్ధిని కనుమరుగు చేసిన గత పాలకులు - నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు - ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని పరిస్థితి - ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి - అందుకే మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం - ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం - మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం రేవంత్



2లో..

నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్ లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు.

### సామాజిక న్యాయానికి ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

- బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా మా కార్యాచరణ- బీసీలకు పార్టీలో,ప్రభుత్వ పదవులలో తగిన ప్రాధాన్యత - సమగ్రమైన ప్రణాళికతో కొత్త కార్పొరేషన్లకు శాశ్వత సిబ్బందిని నియమిస్తాం - శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్



వివరాలు 2లో

కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం సమాధానం ఇచ్చారు. బలహీన వర్గాల సంక్షేమంపై గత 10 సంవత్సరాల్లో ఏనాడు ప్రశ్నించలేదు. 13 కార్పొరేషన్ లు ఉండేవి.. తరువాత 8 కార్పొరేషన్లు, ఒక ఈబీసీ బోర్డు ఏర్పాటు చేశాం. స్థలాల సేకరణ చేశాం..

### నదీజలాల

# వివాదాలకు చెక్

- తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పరిష్కారానికి కమిటి - కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో ఏర్పాటు
- సభ్యులుగా రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులు
- కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్లు



2లో

తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిరయం తీసుకుంది.

### మెరుగైన సేవల కోసమే

# గ్రేటర్ విలీనం

- ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిరయించలేదు - నగరంలో 360 డిగ్రీలు కవర్ చేసేలా మెట్రో విస్తరణ - మంత్రి శ్రీధర్ బాబు



మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళు న్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపైలో చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిరయించలేదని చెప్పారు.

### క్రిమిలేయర్

# ఎత్తివేయాలి

- బీసీలకే ఎందుకు ఈ నిబంధనలు
- బీసీల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న దీనిని తొలగించాలి
- డిమాండ్ల సాధనకై జనవరి 8న విజయవాడలో రెండు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల బహిరంగ సభ



### త్వరగా పెండింగ్ బిల్లులు

# క్లియర్ చేస్తాం

- ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది - మెడికల్, సప్లమెంటరీ శాలరీ పెండింగ్ బిల్స్ మొత్తం క్లియర్ చేశాం - ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయసు పెంచింది - శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



వివరాలు 2లో

### యూరియా

# సమృద్ధిగా ఉంది

- డిసెంబర్ 31 నాటికే 4.04 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా మండలి ప్రశ్నోత్తరాలలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం



2లో..

# నగరంలో నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే..

**- అవే ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి - గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదు - ప్రపంచ దేశాలతో పోటీపడేలా నగరాన్ని తీర్చిదిద్దిన నిజాంలు - వారు చేసిన అభివ ృద్ధిని కనుమరుగు చేసిన గత పాలకులు - నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు - ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని పరిస్థితి - ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి - అందుకే మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం -ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం - మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం రేవంత్**



నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్సాగర్, హిమాయత్సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివ ృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని

పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉంది. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నాం. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్లో సబర్మతి నది అభివ ృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివ ృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదు" అని రేవంత్ వివరించారు. సభ ముందుకు పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లు పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లును మంత్రి శ్రీధర్బాబు సభలో ప్రవేశపెట్టారు. మోటార్ వాహనాల చట్ట సవరణ బిల్లును కూడా సభ ముందుకు ఆయన తీసుకొచ్చారు. మరో మంత్రి దామోదర రాజనర్సింహ.. తెలంగాణ ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు.

# ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- సాధ్యమైనంత త్వరగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం - మెడికల్, సప్లమెంటరీ శాలరీ పెండింగ్ బిల్స్ మొత్తం క్లియర్ చేశాం - ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచింది - శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతినెలా ఒకటవ తేదీన ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నాం అన్నారు.**

ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది, గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని దారిలో పెడుతున్నాం సాధ్యమైనది త్వరగా ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఉదయం శాసన పరిషత్తులో సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సవివరంగా సమాధానం ఇచ్చారు. ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వివిధ అవసరాల కోసం తీసుకున్న ఈలకు ప్రతినెలా మొదటి తేదీన చెల్లించకపోతే బ్యాంకులు వారి ఖాతాలు డిఫాల్ట్ జాబితాలో చేరుస్తాయి. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 18 వ తారీఖున కూడా జీతాలు ఇచ్చిన పరిస్థితి ఉంది. దాంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మా ప్రభుత్వం వచ్చాక ఆలోచన చేసి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపాము. ఉద్యోగులు మాలో భాగస్వాములుగా భావించి మేము ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లించకుండా రిటైర్మెంట్ వయోపరిమితిని మూడు సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచకపోయి ఉంటే వాస్తవంగా 2021 నుంచి 2023 మధ్య సంవత్సరాల్లో 26,854 మంది పదవి విరమణ పొందాలి కానీ ఓయోపరిమితి పెంపుతో కేవలం 6,354 మంది మాత్రమే రిటైర్ అయ్యారని ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాడు వాస్తవాలు తెలియక కొంతమంది పాలాభిషేకాలు చేశారని అన్నారు. 2023 డిసెంబర్ నాటికి గత ప్రభుత్వం మాకు వివిధ రకాల బకాయిలు కింద 43,154 కోట్లు బిల్స్



పెండింగ్ లో పెట్టి వెళ్లిపోయిందని తెలిపారు. ఇందులో కేవలం ఉద్యోగుల బకాయిలే 4,575 కోట్లు ఉన్నాయి ఈ విషయాన్ని ఆర్థిక శ్వేత పత్రంలో సైతం వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ బెనిఫిట్స్ 1,752 కోట్ల రూపాయలు చెల్లించాము. ఉద్యోగులు పెండింగ్ బిల్లులు 6, 244 కోట్లు ఉన్నాయి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల ఇబ్బంది లేకుండా చెల్లిస్తూ వెళ్తున్నామని తెలిపారు. ప్రతినెల అదనంగా ఉద్యోగుల బకాయిలను క్లియర్ చేసేందుకు 700 కోట్లకు తక్కువ కాకుండా విడుదల చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం కనీసం ఒకటవ తేదీన జీతాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు సకాలంలో చెల్లింపులు చేయలేక విష వలయంలో చిక్కుకొనిపోయారని మేము రాగానే వారితో మాట్లాడి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని విధానపరమైన నిరయం తీసుకొని ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా చెల్లిస్తున్నాం. మెడికల్ బిల్లులు పెండింగ్ లో పెట్టడం అమానవీయ అంశంగా మా ప్రభుత్వం భావించి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న 200 కోట్ల పైన మెడికల్ బిల్లులు మొత్తాన్ని క్లియర్ చేశాం, ఇకనుంచి ఏ నెలకు ఆ నెల మెడికల్ బిల్లులు క్లియర్ చేస్తామని తెలిపారు. ఇక సప్లిమెంటరీ శాలరీ ల విషయానికొస్తే 560 కోట్లు బకాయిలు మొత్తం క్లియర్ చేశాం ఇకనుంచి సప్లమెంటరీ శాలరీ బకాయిలు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామని డివిడి సీఎం తెలిపారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిన్ ఆరోగ్య సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన హెల్త్ స్కీమును వారే డిజైన్ చేసుకొని రావాలని చెప్పాం, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ప్రతి నెలా టెన్షన్ గా మొదటి తేదీన జీతాలు చెల్లించడం కూడా గొప్ప విషయమే అని డిప్యూటీ సీఎం తెలిపారు. మొదటి తేదీ నా జీతాలు ఇవ్వకపోతే ఉద్యోగులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీల కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు.

# రాష్ట్రంలో యూరియా నిల్వలు సమ ృద్ధిగా ఉన్నాయి

**- డిసెంబర్ 31 నాటికే 4.04 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా మండలి ప్రశ్నోత్తరాలలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం**

రాష్ట్రంలో యూరియా నిల్వలు సమ ృద్ధిగా ఉన్నాయని, డిసెంబర్ 31 నాటికే 4.04 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా చేశామని మంత్రి తుమ్మల అన్నారు. మండలి ప్రశ్నోత్తరాలలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం ఇచ్చారు. యాసంగి సీజన్లో 2018-19 సంవత్సరంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మొత్తం 2.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2019- 20 సంవత్సరంలో అక్టోబర్ డిసెంబర్ కాలంలో మొత్తం 2.42 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు నమోదయ్యాయి. 2020-21 సంవత్సరంలో యాసంగిలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు కేవలం 1.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు మాత్రమే జరిగాయి. 2021 -22 సంవత్సరంలో యాసంగి సీజన్లో లో డిసెంబర్ నాటికి 1.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2022%u%23 సంవత్సరంలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో కలిపి మొత్తం 2.63 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. -2023%u %24 సంవత్సరంలో యాసంగి సీజన్లో డిసెంబర్ నాటికి 2.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు నమోదయ్యాయి.
-2024%u%25 సంవత్సరంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మొత్తం 3.04 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. -ప్రస్తుత 2025%u%26 యాసంగి సీజన్లో అక్టోబర్ నుంచి డిసెంబర్ 31 వరకు మొత్తం 4.04 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి, ఇది గత 8 సంవత్సరాల్లో అత్యధికం. యాసంగిలో డిసెంబర్ వరకు కేంద్ర కేటాయింపులు 5.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను, ఇప్పటికే 5.78 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెప్పించుకోగలిగాము. రైతులకు అవసరమున్నంతమేర టన్నుల యూరియాను తెప్పించుకోగలిగాము. రైతులకు అవసరమున్నంతమేర యూరియా సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధం. రాష్ట్రంలో ఉన్న 12000 సెంటర్లలో, ఎక్కడో 2,3 సెంటర్లలో ఉన్న వరసలను చూపి రాజకీయ పబ్బం గడపాలని అనుకుంటున్నారు. ఆత ృతతో రైతులు అక్కడక్కడ షాప్ ల ముందూ నిల్చున్న సందరములను చూపి యూరియా కొరత అని ప్రచారం చేసి మీ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని అనుకుంటే రైతులు క్షమించరు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న క్యూల సంగతి, ఆ క్యూలలో రైతులు మరణించిన సందరాలే గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ రాష్ట్రంలో కూడా అమలు చేసాము. -ఆ యాప్ ను ఉపయోగించిన పత్తి రైతులలో సన్న, చిన్నకారు రైతులే ఎక్కువ. వారు కూడా ఈ యాప్ ని వినియోగించి పత్తి అమ్మకాలు చేస్తున్నారు. ఈ యాప్ ఆధారంగా యూరియా యాప్ ను రాష్ట్రంలో 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా చేపట్టడం జరిగింది. యాప్ మీద కూడా లేని పోని అపోహలు, గందరగోళం స ృష్టించే ప్రయత్నాలు చేయడం దురద ృష్టం. ఈ యాప్ న తీసుకొచ్చే ముందు రైతులందరికీ అవగాహన కల్పించాం. ప్రతీ రిటైల్ అవుట్ లెట్ దగ్గర ఒక వాలంటీర్ ను ఉంచడం జరిగింది. ఈ యాప్ ప్రయోగాత్మక దశలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరించాం. కౌలు రైతులకు, పట్టాలు లేని రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకొన్నాం. నేను స్వయంగా రైతు వేదికల ద్వారా ఆయా జిల్లాల రైతులతో మాట్లాడితే వారు సంత ృప్తి వ్యక్తం చేశారు. యాప్ ద్వారా డిసెంబర్ 20వ తేది నుండి ఇప్పటివరకు 1.18 లక్షల మంది రైతులు 3.36 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేశారు అని తెలిపారు.

# ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది

**- బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా మా కార్యాచరణ - బీసీలకు పార్టీలో, ప్రభుత్వ పదవులలో తగిన ప్రాధాన్యత - సమగ్రమైన ప్రణాళికతో కొత్త కార్పొరేషన్లకు శాశ్వత సిబ్బందిని నియమిస్తాం - శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్**



కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శు క్రవారం శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం సమాధానం ఇచ్చారు. బలహీన వర్గాల సంక్షేమంపై గత 10 సంవత్సరాల్లో ఏనాడు ప్రశ్నించలేదు. 13 కార్పొరేషన్ లు ఉండేవి.. తరువాత 8 కార్పొరేషన్లు, ఒక ఈబీసీ బోర్డు ఏర్పాటు చేశాం. స్థలాల సేకరణ చేశాం.. వాటి అభివ ృద్ధికి నిధులు కేటాయించలేదు. నిధులు పేపర్ కే తప్ప గతంలో ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు. గొల్ల కురుమ భవన్ కు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం తన సొంత నిధులతో ఆ భవనాన్ని నిర్మించారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత బలహీనవర్గాల మంత్రి గా అన్ని కుల సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాం..
కొంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎడ్యుకేషన్, స్కిల్స్ డెవలపమేంట్ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా మా కార్యాచరణ ఉంది. పార్టీ పదవులు,ప్రభుత్వ పదవులలో బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నాం. సమగ్రమైన ప్రణాళిక తో కొత్త కార్పొరేషన్లకు శాశ్వత సిబ్బందిని నియమిస్తాం. ధోభీ, కుమ్మరి ప్రత్యేక ప్రణాళికలు తీసుకుంటున్నాం. గీత కార్పొరేషన్ కాటమయ్య రక్షణ కవచాలు ఇస్తున్నాం. బలహీన వర్గాల శాఖ మంత్రి గా సామాజిక న్యాయం జరగడానికి రాజకీయాలు అతీతంగా పని చేస్తాం అని మంత్రి చెప్పారు. అలాగే 42 భవనాలకు స్థలాలు ఇచ్చారు కానీ దాని అభివ ృద్ధి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది అన్నారు. మూడు భవనాలు పని ప్రారంభం అయి మధ్యలో ఉన్నాయి. కులాలకు సంబంధించిన ప్రతినిధులు ఆ స్థలాలు ప్రైవేట్ వ్యక్తుల చేతులకు పోకుండా కాపాడుకోవాలి. కురుమ భవనం పూర్తయిన ఎడ్యుకేషన్ ఇన్స్టూట్ ఇతర హాస్టల్ అవసరాలకు వాడాలని వారికే విబేధాలు వచ్చాయి. ఆత్మగౌరవ భవనాలకు సంబంధించి త్వరలోనే నిర్మయం తీసుకుంటాం. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి చాంపియన్. బీసీ ప్రజా ప్రతినిధుల తో శాసన సభ సమావేశాల్లోపు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. బీసీ సబ్ ప్లాన్ పై గత సంవత్సరం ప్రారంభించాలనుకున్నాము.. ఆ నిధులు వాడతాం.
బలహీన వర్గాల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇటీవల జరిగిన సర్వే లో అభివ ృద్ధి చెందిన కుటుంబాల నివేదిక పరిశీలిస్తే ఏ కుటుంబంలో అయితే ఉన్నత చదువులు ఉన్నాయో వారే అభివ ృద్ధి చెందారు. బలహీన వర్గాల అభివ ృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతామని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# నదీ జలాల వివాదాలకు చెక్



తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర?యం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేత ృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పరిష్కారానికి కమిటి ్న కేంద్ర జలసంఘం చైర్మన్ నేత ృత్వంలో ఏర్పాటు ్న సభ్యులుగా రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ్న క ృషా?, గోదావరి బోర్డుల చైర్మన్లు
పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు క ృషా? నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ, మరియు చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేత ృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను
సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. క ృషా? జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన క ృషా? జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర?యాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, క ృషా? నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు

# సావిత్రిబాయి పూలే 195 వ జయంతి

**– జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 3 గంభీరావుపేట మండల రిపోర్టర్

ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో జై భీమ్ చౌరస్తా వద్ద జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూలిమహిళా శక్తికి మార్గదర్శి... సావిత్రి భాయి పూలే భారతదేశ సామాజిక చరిత్రలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. 19వ శతాబ్దంలో స్త్రీలు చదువుకోవడం అపరాధంగా భావించిన కాలంలో, అణచివేతకు గురైన వర్గాలకు విద్య అనే ఆయుధాన్ని అందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్రలో నిలిచారు. జనవరి 3న ఆమె జయంతిని జరుపుకోవడం కేవలం ఒక మహానుభావురాలిని స్మరించుకోవడమే కాదు, సమానత్వం, సామాజిక న్యాయం పట్ల మన బాధ్యతను మరోసారి గుర్తు చేసుకోవడమే. నేటి సమకాలీన సమాజంలో, మహిళల అక్షరాస్యత రేటు పెరగడం, మహిళల రాజకీయాల్లో, క్రీడల్లో సాధిస్తున్న విజయాలను చూస్తుంటే, సావిత్రిబాయి ఆశయాలు ఇప్పటికీ ఎంత ముఖ్యమైనవో అర్థమవుతుంది. ఆమె జీవితం నేటి సమాజానికి సూర్తిదాయకం, ముఖ్యంగా మహిళల హక్కులు, విద్యావకాశాల పట్ల మన ద ృక్పథాన్ని మార్చే శక్తి కలిగి ఉంది. గతకాల అడ్డంకులను దాటి సమకాలీన సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుంది. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగావ్ గ్రామంలో ఒక




సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. ఆ కాలంలో మహిళలకు విద్య అందుబాటులో లేకపోవడం వల్ల ఆమెకు బాల్యంలో చదువు లభించలేదు. కానీ, 9 సంవత్సరాల వయసులో మహాత్మా జ్యోతిరావు పూలేను వివాహం చేసుకున్న తర్వాత, ఆయన ఆమెకు స్వయంగా చదువు నేర్పారు. ఇద్దరూ కలిసి సమాజంలోని అసమానతలపై పోరాడారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించడం భారతదేశ విద్యా చరిత్రలో సంచలనాత్మక అధ్యాయం. అప్పటి సమాజంలో మహిళలు ఇంటి గడప దాటకూడదనే నిబంధనలు ఉండేవి. సావిత్రిబాయి ఈ సంప్రదాయాలను ధిక్కరించి, ఇండియాలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మారారు. పాఠశాలకు వెళ్తున్నప్పుడు ఆమెపై రాళు ్ల, రప్పలు, మట్టి విసిరేవారు. సమాజం నుంచి ఎదురైన అవమానాలు, దాడులు, నిరసనలన్నింటినీ తట్టుకొని కూడా ఆమె తన లక్ష్యాన్ని వదలలేదు. ఆమె భర్తతో కలిసి 18పాఠశాలలుస్థాపించారు అందులో ఎక్కువగా అణగారిన వర్గాల బాలికలకు విద్య అందించారు. ఇది సమాజంలోని కుల, జెండర్ అసమానతలపై పోరాటానికి పునాది వేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ మల్యాల రాజ్వీర్ జిల్లా నాయకులు దోసల ఉపేంద్ర జాతీయ మాలల ఐక్య వేదిక మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు పట్టణ అధ్యక్షులు జంగా రాకేష్ నాయకులు ముక్తవరం రమణ బరిగెల శేఖర్ టేకుమల్ల రమేష్ కరికే పవన్ కళ్యాణ్ దుబాసి నాంపల్లి దాసరి యాదగిరి టేకుమల్ల పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# శభాష్ గూడెం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి.

మేకార్తి దినపత్రిక జనవరి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో చదువుల తల్లి,భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి" ఉత్సవాలు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మరాఠీ మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా భారత సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు విద్య నిరాకరించబడిన రోజుల్లో,అలాగే ఉన్నత వర్గాలతో సహా మహిళా లోకం అంతటికీ విద్య



నిరాకరించబడిన కాలంలో మహిళా విద్య ఆవశ్యకతను గుర్తించిన మహనీయులు "మహాత్మా జ్యోతిరావు పూలే" ఆనాడు ఉన్న కట్టుబాట్లను తెంపుకుని స్వతహాగా నిరక్షరాస్యురాలు అయిన తన శ్రీమతి సావిత్రి బాయి పూలే గారికి ఇంట్లోనే చదువు చెప్పి... తనతో పూణే పట్టణంలోని మొదటి పాఠశాలను 1848 లోనే స్థాపించారు. మహిళకు విద్య నేర్పడం ఏంటని ఆ కుటుంబంపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు, దాడులు చేశారు, ఎన్నో అవమానాలకు గురి చేశారు. సావిత్రి బాయి పూలే పాఠశాలకు వెళ్లే సమయంలో పేడతో కొట్టినా కూడా తమ ప్రయత్నాన్ని ఆపలేరు. ఆనాడు ఆ మహనీయ దంపతులు సమాజంలో మార్పు కోసం తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాడిన ఫలితంగానే నేడు భారత సమాజంలోని మహిళా లోకం అన్ని రంగాల్లోనూ విద్య ఉద్యోగాలలో ఈరోజు ఈ స్థితిలో ఉన్నారనీ గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పత్తిపాక మోహన్ బాబు, సోమరపు రేణుక,బండికింది స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 195 వ జయంతి.

మేకార్తి దినపత్రిక జనవరి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాలలో అంగడి బజార్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగడి బజార్ లో భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఆ మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ! సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి 3 న మహారాష్ట్రలోని సతార జిల్లా, ఖండాల తాలూకాలోని నయాగవ్ అనే చిన్న గ్రామంలో జన్మించారు. సావిత్రిబాయికి 9 ఏళ్లు ఉన్నప్పుడు 13 ఏళ్ల వయసున్న జ్యోతిరావు పూలతో వివాహం జరిగింది. జ్యోతిరావు పూలే తన భార్యకు విద్య నేర్పితే సమాజం మార్పు సాధ్యమని చదువు నేర్పారు దేశంలోనే మొట్టమొదటి టీచరుగా ఆమె అర్హత పొందారు ఆమె అర్హత. సత్యశోధకు సమాజ్ స్థాపించారు. బడుగు బలహీన వర్గాల స్త్రీలకే కాకుండా బ్రాహ్మణ స్త్రీల కూడా చదువు చెప్పారు బ్రాహ్మణ స్త్రీ యొక్క కుమారుని దత్త తీసుకొని సాదుకున్నారు. సావిత్రిబాయి పాఠశాలకు వెళ్లే దారిలో



ఆమె పడ్డ కష్టాలు వర?నాతీత%శీ% ఆమె పాఠశాలకు వెళ్లేటప్పుడు తన సంచిలో ఒక పాత చెరువు పెట్టుకొని వెళ్లేవారు దారిలో జనాలు వేసిన పేడతో కట్టుకున్న చీరే పాడైపోతే స్కూలుకి వెళ్లి వేరే చీర కట్టుకొని పాఠాలు చెప్పేవారు మళ్లీ ఇంటికి వచ్చేటప్పుడు పాడైన చీర కట్టుకునేవారు. ఆమె జీవితమే మనందరికీ ఆదర్శం.

ఈ కార్యక్రమంలో :- రిటైర్డ్ ఉద్యోగస్తులు గుస్కరామదాస్, పుట్ట యాదయ్య, శ్రీరా%శీ% మల్లయ్య, శ్రీరా%శీ% ఆగయ్య, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాం వెంకటేష్ , చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్టరాజు , మహిళా అధ్యక్షురాలు గుస్క వాసంతి, పట్టణ యూత్ అధ్యక్షు బుట్టి సాయికుమార్ , మండల నాయకులు మద్దూరి కనకయ్య, బుట్టి శ్రీనివాస్ , వ లిమే సావిత్రి కాటం బాలయ్య, బుట్టి భాగయ్య , తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 195 జయంతి భూంపల్లి

మేకర్తి దినపత్రిక జనవరి 03 అక్బర్ పేట భూంపల్లి మండల్.బాస బాలకిషన్

స్త్రీ అనే జీవితానికి వెలుగులకి కారణం – భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేలి గారు ఆడపిల్లలు ఈ సమాజంలో ఇంతటి వివేకమైన జీవితాలు గడుపుతున్నారు, అంటే దానికి కారణం ఈ మాత ృమూర్తి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే.ఆడపిల్ల తన కడుపులో సావిత్రి భాయి పూలే ఉంది అనీ బావించి జన్మ ఇస్తున్నారు అంటే దానికి కారణం సావిత్రి భాయి



పూలే.రాష్ట.యస్ సి.యస్ టి చైర్మన్ వెంకటయ్య.: మాట్లాడుతూ.ఆడపిల్ల ఇంట్లో అంటే కొంత కొన్ని కుటుంబాలలో సుఖంగా జీవనం గడుపుతూ ఉంది అంటే దానికి కారణం సావిత్రి భాయి పూలే.ఆడపిల్ల తన భర్తతో సంతోషంగా ఉండి భర్తకు ధీటుగా జీవనం పొందుతుతూ ఉంది అంటే దానికి కారణం సావిత్రి భాయి పూలే ఆడపిల్ల బాల్య దశలోనే చదువు పొందిధి అంటే దానికి కారణం సావిత్రి భాయి పూలే ఆడపిల్ల ఒక డాక్టర్, కలెక్టర్, ఇంజనీర్, ఐపీఎస్ పోలీస్, సైంటిస్ట్, టీచర్స్, , వీజూ, ఇంకా చాలా ఉన్నత పదవులు పొందుతున్నారు అంటే దానికి కారణం సావిత్రి భాయి పూలే ఆడపిల్ల పురుషులతో పాటు అన్ని రంగాలలో (సామాజిక, ఆర్థిక, నైతిక రాజకీయంలో) రిజర్వేషన్ పొందుతుంది అంటే దానికి కారణం సావిత్రి భాయి పూలే. మాజీ. ఎంపీటీసీ. లు. వార్డు సభ్యులు . గ్రామ. సర్పంచి జెన్నారెడ్డి.ఉపసర్పంచ్.బల్లశెట్టి అనూష. నందం గౌడ్ బోయ శ్రీనివాస్. ఉల్లెంగాల.నరేష్. బాలాగౌడ్. మాధురి. పర్స ప్రవీణ్ కుమ్మరి. శ్రీనివాస్. పాపని సురేష్ గౌడ్. గణేష్ బొల్లా స్వామి రంజిత్.శ్రీధర్ శ్రీకాంత్. అధికం లింగం గౌడ్. శ్రీకర్ బొల్లా. ఏలం. రాజు గౌడ్ నీళ్ల. లక్ష్మీ నర్సవ్వ. పాల్గొన్నారు

# కావ్యపూలే సావిత్రిభాయికి ఘన జయంతి నివాళి

మేకార్తి దినపత్రిక, జనవరి 3,చందుర్తి:

ప్రాథమిక పాఠశాల సనుగులలో సామాజిక విప్లవ కెరటం సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయులు వారి చిత్ర పటానికి పూల మాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ సావిత్రి భాయి జనవరి 3/1831 న మహారాష్ట్ర లోని నైగాస్ గ్రామంలో జన్మించి అనగారిన వర్గాల కోసం వారి జీవిత భాగస్వామి జ్యోతిభా పూలేతో కలిసి సమాజంలోని కులభూతం అసమానతలపైన నిరంతరం పోరాటం చేషారు కులవ్యవస్థ,స్త్రీ దాస్యానికి వ్యతిరేక పోరాటం చేషారు సావిత్రిభాయి పూలే కేవలం విద్యకే పరిమితం కాకుండా, కుల వివక్ష, స్త్రీల అణచివేత, బాల్యవివాహం సతి సంప్రదాయం వంటి దురాచారాలపై నిరరేయంగా పోరాడారు అస్ప ృశ్యుల కోసం పాఠశాలలు, ఆశ్రమాలు ప్రారంభించి, వారికి సమాన



గౌరవం కల్పించాల్సిన అవసరాన్ని సమాజానికి చాటిచెప్పారు కవయిత్రిగా సావిత్రిభాయి ఆమె ఒక సామాజిక చైతన్య కవయిత్రి కూడా కావ్యపూలే బావన్నక్షీ సుబోధ్ రత్నాకర్ వంటి కవితా సంపుటాలు ఆమె రచనలలో ప్రసిద్ధి చెందాయి ఈ కవితలలో విద్య, స్వేఛ్ఛ సమానత్వం, మానవత్వం ప్రధానాంశాలుగా దర్శనమిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి చింతల హరిష్మా, యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా కలెక్టర్ కు మరియు అదనపు కలెక్టర్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి ప్రతాపరెడ్డి.

మేకార్తి దినపత్రిక జనవరి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ నియోజకవర్గ ఇంచార్జి ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ని మరియు అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అభివ ృద్ధి, ప్రజాప్రయోజన కార్యక్రమాలు, పాలనలో ప్రజాస్వామ్య విలువల అమలు వంటి అంశాలపై స్నేహపూర్వకంగా వారితో చర్చించడం జరిగింది.





వారితోపాటు జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయితపురం మహేందర్ రెడ్డి, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ కరుణాకర్ రెడ్డి ,రఘు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడి పిలుపు:

**– వేములవాడలో ఆటో కార్మికుల ముందస్తు అరెస్టు**

మేకార్తి దినపత్రిక, జనవరి 3, వేములవాడ ఆర్ సి



హైదరాబాద్‌లో ఆటో జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో వేములవాడలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. శనివారం తెల్లవారుజాము నుంచే పోలీసులు నిఘా వేములవాడ ఆటో యూనియన్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ మద్దతుదారులైన ఆటో యూనియన్ నాయకులు మొహమ్మద్ అంజాద్ పాషా, సయ్యద్ ఉమర్, సుంకపాక దేవరాజు, ఎండీ వకీల్, గుడిసె వాసు, షేక్ రఫీక్ తదితరులను పోలీసులు వారి ఇళ్ల వద్దే అదుపులోకి తీసుకుని వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆటో కార్మిక నాయకులు మండిపడుతున్నారు.

# ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

మేకార్తి దినపత్రిక, జనవరి 3,చందుర్తి

భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మర్రిగడ్డ ఎస్ సి కాలనీ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా



సావిత్రిబాయి పూలే కి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా పుష్పాలతో నివాళులు అర్పించడం జరిగింది. బాలిక విద్యాభివ ృద్ధి కోసం, బలహీన వర్గాల విద్య కోసం క ృషి చేయడమే కాకుండా స్త్రీల హక్కుల కోసం మరియు సమాజంలోని అసమానతలపై సావిత్రిబాయి పూలే పోరాటం చేశారని ప్రధానోపాధ్యాయులు భార్గవి విద్యార్థులకు వివరించారు. వారిని విద్యార్థులు ప్రేరణగా తీసుకొని చదువులో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భార్గవి, రామస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో సంజయ్ మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ....

మేకార్తి దినపత్రిక వేములవాడ ఆర్ సి, జనవరి 3, :

భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మర్రిపల్లి గ్రామంలోనీ %ళ్లాూ%




పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ "మోడీ గిఫ్ట్"గా అందజేస్తున్న సైకిల్ పంపిణీ కార్యక్రమలో ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా మాజీ అధ్యక్షులు ప్రతాప రామక ృష?చేతుల మీదుగా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంజయ్ అన్నగారు ఏరియా హాస్పిటల్ కి 1.5 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ ఎలక్షన్ వరకే పార్టీలు అని గ్రామాభివ ృద్ధికి అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరిపెల్లి గ్రామ సర్పంచ్ లాస్య ప్రదీప్ నాగయ్య పల్లి గ్రామ సర్పంచ్ మల్లేశం మాజీ సర్పంచ్ కటకం మల్లేశం ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు మాజీ ఎంపీపీ బండ మల్లేశం మండల ఇంచార్జిగోపు బాలరాజు ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి మారం రాజేందర్ ఆవునూరి తిరుపతి శక్తి కేంద్రం ప్రభారీ గోపు ప్రవీణ్ సీనియర్ నాయకులు చేట్టిపల్లి రవి కిషోర్ రాచర్ల రాజు నేదూరి లక్ష్మణ్ గ్రామ ప్రజలు వెంకటేష్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

# కోదురుపాక గ్రామ సమస్యల పరిష్కారానికి మంత్రి బండి సంజయ్ కుమార్ కు విన్నపం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 31 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



బోయినపల్లి కొదురుపాక సర్పంచ్ కత్తెరపాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు యువకులు భారత హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిశారు. సర్పంచ్‌ను బండి సంజయ్ సన్మానించారు.ఆ తర్వాత, గ్రామ అభివ ృద్ధి, సమస్యలు, సీసీ కెమెరాలు, కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, బోర్లు, ఓపెన్ జిమ్‌లపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి గ్రామ అభివ ృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా, మంత్రికి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అన్నాళదాసు భాస్కర్, నాగుల రవివర్మ, బండి శ్రీను, సంజీవరావు, నాగుల వంశీ,సత్యనారాయణరావు, సందుల దేవయ్య, నాగుల నాగరాజు, తిరుపతి, దేవరాజు, సూరత్ శ్రీను, సారాంపల్లి రాజు, కొండల్ రాజు, అంజయ్య, బలాగోని శ్రీను, అనిల్, సట్ట తిరుపతిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

మేకార్తి దినపత్రిక జనవరి 3
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



గాంధీభవన్‌లోమహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేసముద్రం మార్కెట్ మాజీ చైర్మన్, ముదిరాజు సంఘం రాష్ట్ర కార్యదర్శి నీలం సుహాసిని దుర్గేష్ , %వీజూూ% రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ , సర్పంచ్ లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ %ూజూ% డైరెక్టర్లు, వార్డు సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఈ చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడికి కాంగ్రెస్ కుటుంబం తరపున స్వాగతం పలుకుతూ, ప్రజాసేవలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి , ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యే మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగు సుతారి రమేష్ నీ సేవలకు సలాం



మేకార్తి దినపత్రిక జనవరి 3
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మానవత్వానికి అంగవైకల్యం అడ్డుపడదు అని నిరూపించారు. ఎందరికో ఆదర్శంగా నిలుస్తూ స్వచ్ఛందంగా సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో 5వ సారి బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది.చుంచనకోట గ్రామ వారి చేర్యాల మండలం సిద్దిపేట జిల్లారమేష్ లాంటి వారిని చూసి అయిన మీ అందరిలో మార్పు రావాలని ఆశిస్తున్నాను. సుతారి రమేష్ కి హాస్పిటల్ బ ృందం ప్రశంసలు అందజేశారు .అలాగే లిటిల్ డ్రీమ్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టు కుటుంబం

మేకార్తి దినపత్రిక, జనవరి 03, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన వార్త దినపత్రిక జర్నలిస్టు పెంతల సంపత్ గత 20 రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం ఆయన ప్రస్తుతం కరీంనగర్లోని ఎస్ ఆర్ ఆర్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో కడుపులో తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్య ఉన్నట్లు నిర్ధారణ కాగా, తక్షణమే శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఆపరేషను సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంపత్ కు ఇంత భారీ మొత్తాన్ని సమకూర్చుకునే పరిస్థితి లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ క్రమంలో వారు మానవతా ద ృక్పథంతో దాతలు, సహ ృదయులు ముందుకొచ్చి తమకు తోచినంత ఆర్థిక సాయం అందించి సంపత్ ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సాయం చేయదలచిన వారు ఫోన్ పే / గూగుల్ పే ద్వారా 9849056295 (పెంతల సంపత్) నెంబర్ కు అందించాలని, ఒక జర్నలిస్టు కుటుంబానికి ఆపన్నహస్తం అందించి మానవత్వాన్ని చాటాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# బాధితున్ని పరామర్శించిన బండ రమేష్

మే కార్తి దినపత్రిక జనవరి 3 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కూడెలి ఎల్లయ్య గ్రామంలో బోరు మోటర్ రిపేర్ చేస్తుండగా పైపులు జారిపోయి చెయ్యిలపై పడటంతో చేయి యాక్సరై అయిందని తెలిసి మండల మాజీ ఉపసర్పంచ్ ల 'ఫోరం మండల అధ్యక్షులు బండ రమేష్ వారి ఇంటికి వెళ్లి ఎల్లయ్యను పరామర్శించెను రమేష్ చరవాణిలో కార్యదర్శి తో మాట్లాడి ఎల్లయ్యకు వైద్యం చేయించాలని వైద్య ఖర్చులు గ్రామపంచాయతీ భరించాలని ఆయన కోరారు

# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి ఫూలే

**- భారత దేశంలో మహిళలకు చదువులు చెప్పిన మహనీయులు సావిత్రి బాయి పూలే**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్**

మేకార్తి దినపత్రిక, జనవరి 03 ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల: నేడు ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి పునస్కరించుకొని సహస్ర జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర లోని నైగావ్ లో జన్మించారు. ఆమె భారత దేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మరియు సామాజిక ఉద్యమకారుని భర్త జ్యోతిరావు పూలే తో కలిసి మహిళా విద్యకు అంటరానితన నిర్మూలనకు సామాజిక సమానత్వానికి క ృషి చేశారు.1848 లో భారతదేశపు మొట్టమొదటి మహిళా విద్యావేత్తగా సావిత్రిబాయి పూలే తన పేరును చరిత్రలో లిఖించుకున్నారు బాలికలకు మరియు నిమ్న కులాల పిల్లలకు విద్యను నిషేధించే సామాజిక నిబంధనలు ఉన్న సమయంలో ఆమె పూణేలో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించింది తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి ఆమె ఈ అణిచివేత సాంప్రదాయలను ధైర్యంగా సవాలు చేసింది. స్త్రీ జాతి ఆణిముత్యం కరుడుగట్టిన బ్రాహ్మణిజం కబంధహస్తాల నుంచి స్త్రీ జాతి విముక్తి కల్పించిన మహా సంకల్పి మాత ృమూర్తి..స్త్రీ బయటకు వెళ్లాలంటే పరదా వేసుకోవాలని శాసించిన సమాజాన్ని చీల్చి సమస్త భారత మహిళా లోకానికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు మానవి సావిత్రిబాయి. అవమానాలను ధిక్కరించి అనుగారిన ఆడపిల్లలకు అక్షరాలు నేర్పించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక ఉద్యమకారిణి నిమ్మ వర్గాల అభ్యున్నతికి క ృషి చేసిన సంఘ సంస్కర్త, రచయిత్రి, స్త్రీలు విద్య అభివ ృద్ధికి, క ృషిచేసిన,ధారాదీపం, విద్య క్రాంతి రేఖ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి బ్రాహ్మణీయ కులతత్వ సాంస్క ృతి, మత వ్యవస్థలపై యుద్ధం ప్రకటించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ వేముల అక్షయ,కో కన్వీనర్ శ్రీహరిక మరియు జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య ,జిల్లా సమితి నాయకులు మంద నిఖిల్, రాణి,శ్రీజ, అశ్విత, లాస్మిన్,శ్రీవాణి,నిఖిత మరియు సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.
విప్లవభివందనాలతో... %ూ×ూఖీ%
రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి

# చీకట్లను చీల్చిన జ్ఞాన కిరణం సావిత్రీబాయి ఫూలే

**- నివాళులు అర్పించిన సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం.**

మేకార్తి దినపత్రిక జనవరి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో మాత సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షతన పబ్బోజు రాజమౌళి వహించగా ముఖ్య అతిథిగా సాంస్క ృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం హాజరై మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి క ృషి చేసి, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. కుల వివక్షతకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ,స్త్రీ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చదువు ఒకటే ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి సావిత్రి భాయ్ ఫులే. తన ఇల్లునే పాఠశాలగా మార్చి మహిళలందరికీ విద్యాబోధన చేశారు.కుల వ్యవస్థకు, పిత ృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్ప ృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగ విశ్వసించారు. భారత దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లిని కొనియాడారు ఆమె ఆశయ సాధనకు మనమంతా ముందు నడవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి,వెంకటయ్య,ఎండి,సయ్యద్, జి,సుజాత,పి,నర్సిములు,వెంకటేష్,బాల రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

# మానస దేవి అమ్మవారిని దర్శించుకున్న నీలోజిపల్లి సర్పంచ్

మేకార్తి దినపత్రిక, జనవరి 03, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



స్వయంభువుగా వెలసిన మానస దేవి టెంపుల్ అమ్మవారిని సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు దర్శించుకోవడం జరిగింది. అమ్మవారి దీవెనలు నీలోజిపల్లి గ్రామ ప్రజలందరికీ అమ్మవారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.అనంతరం, సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ టీం నీలోజిపల్లి తరపున ధన్యవాదాలు తెలిపారు.

# కవలలకు జన్మనిచ్చి తల్లి మృతి



మేకార్తి దినపత్రిక జనవరి 3
గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన రోడ్డ సౌజన్య అలియాస్(తమ్మన వేణి సౌజన్య) వయస్సు 23 భర్త తమ్మన వేణి భానుచందర్ అను గర్ణిణి డిసెంబర్ 24 బుధవారం రోజున సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరూ కవల పిల్లలకు జన్మనిచారు తదంతరం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సౌజన్యకు రక్తం తక్కువగా ఉందని కరీంనగర్ లోని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో హుటాహుటిన కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ కి తీసుకెళ్లారు అక్కడ ట్రీట్మెంట్ తీసుకుంటూ పది రోజులు ట్రీట్మెంట్ తర్వాత శనివారం గర్ణిణి మ ృతి చెందినట్లు ప్రతిమ ఆసుపత్రి వైద్యులు తెలిపారు ఆరోగ్యవంతమైన ఇద్దరు కావుల పిల్లలకు జన్మనిచ్చి తల్లి సౌజన్య మ ృతి చెందడం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి కారణమైన వారిపై చట్టబద్ధమైన తగుచర్యలు తీసుకోవాల్సిందిగా కుటుంబ సభ్యులు బంధువులు కోరారు

# నాగపురి ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.

మేకార్తి దినపత్రిక జనవరి 3
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలంలోని నాగపురి ఉన్నత పాఠశాలలో శనివారం నాడు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందరరేగా తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎలికట్టే ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ నూతన సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్ హాజరైనారు. విశిష్ట అతిథిగా %ూూ్రాజ% చైర్ పర్సన్ కేతోజు మాధవి హాజరైనారు. ఈ సందరరేగా సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వ ృత్తి పవిత్రమైనది అన్నారు. కేతోజు మాధవి మాట్లాడుతూ ఉపాధ్యాయులే బాలల భవిష్యత్తుకు పునాదులు వేస్తారు అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎలికట్టే ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్వర్గీయ సావిత్రిబాయి పూలే జన్మదినం సందరరేగా తెలంగాణాలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరపడం ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టినట్లయిందని అన్నారు.ఈ కార్యక్రమం లో, ఉపాధ్యాయులు క ృష? మూర్తి, నిరుపమ, విజయ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, మాదవి, రాజేశ్వరి, ధనలక్ష్మి, కనకలింగం, శ్రీధర్, ఉమర్, స్వామి లు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ప్రారంభం

**- సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్**

మేకార్తి దినపత్రిక జనవరి 31
మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో 8 9 వార్డుల్లో నీటి సమస్య ఉన్నదని సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ గారికి కాలనీవాసులు చెప్పడంతో తక్షణమే స్పందించి కొత్త బోరు మోటర్ తెప్పించి కాలనీవాసులకు సమస్య పరిష్కరించెను ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంగ బాల్ రెడ్డి వాడు ప్రజలు బట్టు మహేష్ చర్ల శ్రీనివాస్ ఓరు రవి శ్రవణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్

- కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం
- కాంగ్రెస్ నేతలు సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ ప్రశంస

మేకార్తి దినపత్రిక జనవరి 3

సింగరేణి బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అసెంబ్లీలో గళమెత్తి ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ తెలిపారు. ఇటీవల జరిగిన శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి కార్మికుల సమస్యలతో పాటు మారుపేర్ల అంశాన్ని కూడా స్పష్టంగా లేవనెత్తి, కాలయాపన లేకుండా పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొన్నారు.సింగరేణి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు





కల్పించడంతో పాటు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పెంచే దిశగా రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నిరంతరం క ృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల పిల్లలు ఉద్యోగాల్లో స్థిరపడేలా చర్యలు తీసుకుంటూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు.రామగుండం నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలనే ఉద్దేశంతో అర్హత కలిగిన యువతి యువకులకు ఉద్యోగాలు అందించాలనే లక్ష్యంతో గత ఏడాది గోదావరిఖని జవహర్‌లాల్ స్టేడియం (సింగరేణి స్టేడియం)లో జాబ్ మేళా నిర్వహించారని గుర్తు చేశారు. ఈ జాబ్ మేళాలో అనేక ప్రముఖ కంపెనీలు పాల్గొని, స్థానిక యువతను ఎంపిక చేసి అక్కడికక్కడే నియామక పత్రాలు అందించాయని తెలిపారు. ఉద్యోగాలు పొందిన యువతతో పాటు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పారు.అలాగే బీసీ వర్గాలకు చెందిన సంప్రదాయ కులవ ృత్తులు మరుగున పడకుండా వాటికి ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలని రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నిరంతరం డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. గౌడ్ కులస్తులు, గోల్డ్‌స్మిత్‌లు తదితర వ ృత్తులతో జీవనం సాగిస్తున్న వారికి ఆర్థిక సహాయం, ప్రోత్సాహక పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం ద్వారా అన్ని వర్గాలపై ఆయనకున్న మమకారాన్ని చాటుతున్నారని అన్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండేళ్ల కాలంలో రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అభివ ృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు చేసిన క ృషికి అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. ఆయన నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మరింత బలమైన మద్దతు అందిస్తారని సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ నాగార్జున చక్రవర్తి

మేకార్తి దినపత్రిక, జనవరి 03 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ నాగార్జున చక్రవర్తి నియామకమయ్యారు. వైద్య కళాశాల ప్రొఫెసర్ హెచ్ ఓ డీ అనస్థీషియా డిపార్ట్మెంట్ డాక్టర్ నాగార్జున చక్రవర్తిని రాష్ట్ర డీఎంఈ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరీ వైస్ ప్రిన్సిపాల్ గా (అడ్మినిస్ట్రేటివ్ విభాగం ) నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జునను తోటి వైద్యులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## వార్డు ఓటర్ల జాబితాలో సవరణ చేయాలి.

మేకార్తి దినపత్రిక జనవరి.03 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్. పాపని స్వామి ప్రతినిధి.



వార్డు ఓటర్లను సమగ్ర విచారణ జరిపీ ఓటును వార్డు బదిలీ చేయకుండా చూడాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్, దుబ్బాక డిప్యూటీ తహసీల్దార్ లకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ, దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్,దుబ్బాక మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరాం నరేందర్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి ఒకే ఇంటిలో ఉన్నా ఓట్లు ఒక కొన్ని ఓట్లు వేరేవార్డులో ఉండాల్సిన కొందరు వ్యక్తులు 18 వ వార్డులో ఒకే ఇంటిపై కొన్ని ఓట్లు చేపించడం జరిగిందని వాటిని గుర్తించి అక్రమ ఓట్లను తొలగించాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కి మరియు డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రాలు సమర్పించి ఈ ఓట్ల పైసమగ్ర విచారణ జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ కర?ంపల్లి రమేష్ గౌడ్,మున్సిపల్ ఉపాధ్యక్షులు దేవుని రాజు ఉన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసం - 2026 సందర్భంగా నెల రోజుల పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు.

- ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి సైన్ బోర్డుల ఏర్పాటు..
- ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. సురక్షిత ప్రయాణం చేయండి..
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

మేకార్తి దినపత్రిక జనవరి 3

జాతీయ రోడ్డు భద్రత మాసం 2026 ను పురస్కరించుకొని, జనవరి 1 నుండి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని ఎస్పీ సూచించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పటాన్ చెర్వు డీఎస్పీ ప్రభాకర్, ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలూ నాయక్, ఆర్‌టీఏ అధికారులతో పాటు ఇతర శాఖల సమన్వయంతో పటాన చెర్వు సబ్ డివిజన్ పరిధిలో జాతీయ రహదారి-65 తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను సందర్శించి, ప్రమాదాల నివారణకు అవసరమైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, రాంబుల్ స్ట్రిప్స్ వేయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా జోగిపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సై పాండు సిబ్బందితో కలిసి



వాహనదారులకు రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడం జరిగింది. ఇదే విధంగా నెల రోజుల పాటు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కాయకర్మాలను నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.

## జ్ఞాన కిరణం సావిత్రిబాయి పూలే

- దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ

మేకార్తి దినపత్రిక జనవరి 3



సావిత్రిబాయి పూలే జయంతి ప్రతి సంవత్సరం జనవరి 3న జరుపుకుంటారు. ఎందుకంటే ఆమె 1831 జనవరి 3న జన్మించారు. ఆమె భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. సామాజిక సంస్కర్త, కవయిత్రి, మరియు జ్యోతిరావు పూలే భార్య. ఆమె బాలికల విద్య, మహిళా హక్కులు, మరియు సామాజిక న్యాయం కోసం చేసిన క ృషికి గుర్తుగా సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకుంటారు అని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ అన్నారు. ప్రాముఖ్యత భారతదేశంలో మహిళ విద్యాభివ ృద్ధికి మార్గదర్శకురాలు, సామాజిక సంస్కర్త. సేవలు తన భర్తతో కలిసి బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి క ృషి చేశారు.వేడుకలు ఆమె జయంతి సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, మరియు ప్రజా సంఘాలు ఆమెకు నివాళులు అర్పిస్తూ, విద్య కర్యక్రమాలు నిర్వహిస్తారు.

## ప్రజల వద్దకే పాలన సమస్య మీది పరిష్కారం మాది

- కీసర గ్రామం ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక జనవరి 3

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కూటమి నేతలు పాల్గొని ప్రజల నుంచి నేరుగా సమస్యలను స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది సమస్య ప్రజలదైతే పరిష్కారం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం



చేశారు గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్య తన ద ృష్టికి వచ్చిందని దీనిపై ద ృష్టి సారించి పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు అలాగే స్మశాన వాటికల అభివ ృద్ధిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతామని చెప్పారు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలని ఆదేశించారు గత పాలకుల కాలంలో తాగునీటి పనులకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అప్పటి పాలకుల తప్పిదాల కారణంగా మధ్యలోనే పనులు వదిలేసి వెళ్లిపోయారని విమర్శించారు అయితే కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు ఉండవని సమస్య ఉన్న చోటే ప్రజా ప్రతినిధులు అధికారులు ఉంటారు అని భరోసా ఇచ్చారు ప్రజా దర్బార్‌లో ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే నమోదు చేసి నిరీ?త గడువులో పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పాలన మరింత దగ్గరైందని గ్రామస్తులు సంత ృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూటమి నేతలు అధికారులు మహిళలు స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో ఈరోజు గొర్రెల, మేకల, పెంపకదారులకు చెందిన గొర్రెలకు, మేకలకు, నట్టల నివారణ మందులు పంపిణీ చేసిన సర్పంచ్ లినేరెళ్ల విజయ్ గారు మరియు వార్డు సభ్యులు
ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు గొర్ల పెంపకదార్లు సంఘ సభ్యులు,మరియు తదితరులు పాల్గొన్నారు. ....

## కంచికచర్ల మార్కెట్ యార్డులో పెసలు కొనుగోలు కేంద్రం ప్రారంభం

క్వింటాకు రూ.8,768 కనీస మద్దతు ధరతో రైతులకు భరోసా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక జనవరి 3

కంచికచర్ల మార్కెట్ యార్డు నందు ఏపీ మార్క్‌ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై క్వింటాకు రూ.8,768లతో ఏర్పాటు చేసిన పెసలు కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మార్కెట్ యార్డ్ పాలకవర్గం రైతు నాయకులు రైతులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కనీస మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు రైతులు తమ నాణ్యమైన పెసలను ధైర్యంగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించుకునేలా అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు అధికారులు రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వేగవంతమైన కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని దళారుల మోసాలకు తావు లేకుండా నేరుగా ప్రభుత్వం నుంచే మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ పాలకవర్గం వ్యవసాయ శాఖ





అధికారులు కూటమి నేతలు వివిధ హోదాలు కలిగిన కూటమి నేతలు మార్కెట్ యార్డు సిబ్బంది రైతు నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- మూసా, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ అస్థికలు కలిపిన చోట బాపూ ఘాట్ నిర్మించారు**

మేకార్తి దినపత్రిక జనవరి 3
మానవ నాగరికత నదీ పరివాహక ప్రాంతంలోనే అభివ ృద్ధి చెందింది కాకతీయుల నుంచి నిజాం నవాబుల వరకు సాగు, తాగు నీటి అవసరాలతో పాటు పారిశ్రామిక అభివ ృద్ధికి అనుగుణంగా ప్రాజెక్టులు నిర్మించారు 1908 లో నగరాన్ని వరద ముంచెత్తితే వరద సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిజాం సర్కారు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించింది ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ఇప్పటికీ హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి ఆగర్భ శ్రీమంతుల ఫామ్ హౌజుల డ్రైనేజీతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లొంకలుపుతుంటే ఉక్కు పాదం మోపాం ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గకుండా ముందుకు వెళ్లాం లండన్ థేమ్స్ రివర్, న్యూయార్క్ జపాన్, సౌత్ కొరియా, సింగపూర్ లాంటి దేశాలను పర్యటించాం ప్రపంచస్థాయి నగరాలన్నీ నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకున్నాయి గుజరాత్ సబర్మతీ నది ప్రక్షాళన సమయంలో 60 వేల కుటుంబాలను తరలించారు ఉత్తర్ ప్రదేశ్ లో గంగా నది ప్రక్షాళన చేసి రివర్ ఫ్రంట్ కట్టుకున్నారు బీజేపీ నాయకులు వాటిని అభివ ృద్ధి మంత్రంగా ప్రచారం చేసుకున్నారు మేం వాటిని వ్యతిరేకించలేదు తప్పుపట్టడం లేదు మూసీ కాలుష్యం కారణంగా నల్లగొండ జిల్లా ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు కంపెనీల కలుషితాల నుంచి జంతువుల కళేబరాల వరకు మూసీలో కలుస్తున్నాయి మూసీ పరీవాహక ప్రాంత మహిళలు గరరే దాల్చలేకపోతున్నారని వైద్యులు చెప్పిన పరిస్థితి ప్రపంచ నగరాలు అభివ ృద్ధి చెందుతున్న విధానాలను చూశాక మూసీలో శుద్ధమైన నీరు ప్రవహించాల్సిందేనని ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం కన్సల్టెన్సీలను అపాయింట్ చేసుకుని మూసీ ప్రక్షాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పాం బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ రెండు నదులు కలిసే చోట %ఎ% షేప్ లో అభివ ృద్ధి జరుగుతోంది గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనుకుంటున్నాం 20 %ఐవీజ% లలో 15 టీఎంసీలు తాగు నీటి అవసరాలకు, 5 టీఎంసీలు మూసీ లో నిరంతరం శుద్ధమైన నీరు పాటించేందుకు



పయోగించాలనుకుంటున్నాం మూడు నదుల సంగమంగా బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ను అభివ ృద్ధి చేయబోతున్నాం మార్చి 31 లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు వేసి అభివ ృద్ధి చేయాలనుకుంటున్నాం %ూణదీ% బ్యాంకు రూ. 4 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది గాంధీ సరోవర్ అభివ ృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతించింది గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని భావిస్తున్నాం ఓల్డ్ సిటీని మేం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు ఓల్డ్ సిటీ ఒరిజినల్ సిటీ.. ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతాం కొంతమంది నన్ను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారు రియల్ ఎస్టేట్ కూడా ఒక ఇండస్ట్రీ హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారు రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుంది రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుంది మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరం నేను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారు నిజాలు ప్రజలకు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారు వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మూసీ ప్రక్షాళన చేయాలని వాళ్ల బీఆరెస్ ఎమ్మెల్యేలు కూడా కోరుతున్నారు మూసీ పరీవాహక ప్రాంత పేదలకు మెరుగైన వసతులు కల్పిస్తామంటే వాళ్లు అలాగే ఉండాలన్నట్లుగా విపక్షం ప్రవర్తిస్తున్నది మంచిరేవుల దగ్గర మూసీ పరివాహకంలో ఉన్న పురాతన శివాలయాన్ని అభివ ృద్ధి చేయబోతున్నాం మూసీ పరివాహకంలో గురుద్వార్ , మసీదు, చర్చి లను నిర్మించి మత సామరస్యాన్ని చాటబోతున్నాం డీపీఆర్ సిద్ధమయ్యాక అందరి సలహాలు, సూచనలు తీసుకుంటాం గాంధీ సరోవర్ నిర్మాణానికి డిఫెన్స్ ల్యాండ్ ఇవ్వడానికి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారు సూచనప్రాయంగా అంగీకరించారు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు నా సూచన మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివ ృద్ధి కావాలో చెప్పండి పేదలకు మంచి ఇండ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దాం హైదరాబాద్ ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే మా సంకల్పం మేం మంచి పని చేయాలనుకుంటున్నాం%శౌ% మీ సూచనలు సలహాలు ఇవ్వండి డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటాం కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిది: సీఎం రేవంత్ రెడ్డి

# ఏడో తరగతి విద్యార్థినిపై లైంగికంగా వేధింపులు

**- లైంగికంగా వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు.**



మేకార్తి దినపత్రిక జనవరి 3
దమ్మపేట మండలంలో గల ఒక స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న ఒక విద్యార్థినిపై వారి దగ్గర బంధువు లైంగికంగా వేధిస్తున్నాడని సదరు బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోస్కో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు.

మేకార్తి దినపత్రిక జనవరి 3



రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా దమ్మపేట మండలం మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద దమ్మపేట పోలీసువారి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్ ధరించని మరియు వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా ఉన్న వాటిని గుర్తించి అట్టి 30 వాహనాలకు చలానాలు విధించి,అట్టి వాహనదారులకు రోడ్డు భద్రత మరియు ప్రస్తుత సమయంలో హెల్మెట్ యొక్క ఉపయోగం మరియు వాహనదారులందరినీ రోడ్డు ప్రమాణాలు పాటించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి,అదనపు ఎస్ఐ బాలస్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం -సియం ఎ.రేవంత్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 3
జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన ద ృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బ ృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందర్భంలో



జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా, ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గ ృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బ ృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.సీయంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అశ్వారావుపేట లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి.



మేకార్తి దినపత్రిక జనవరి 3
మహిళా విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు ఈ సందర్భంగా తుమ్మ రాంబాబు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విముక్తి ప్రదాత శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి శతకోటి వందనాలు. స్త్రీకి అక్షరం అందని రోజుల్లో.. అవమానాలను భరిస్తూ, రాళ్ల దెబ్బలకు వెరవకుండా విద్యా విప్లవాన్ని ప్రారంభించిన ధీశాలి ఆమె. నేడు ప్రతి అక్షరం సావిత్రిబాయి పూలేను స్మరిస్తుంది. ప్రతి చదువుకున్న మహిళా ఆమెకు రుణపడి ఉంటుంది. "విద్య లేకపోతే మనిషికి విచక్షణ ఉండదు.. విచక్షణ లేకపోతే ప్రగతి ఉండదు" అని చాటిచెప్పిన ఆమె ఆశయాలను మన గుండెల్లో నింపుకుందాం అని చెప్పడం జరిగింది.ఆమె వేసిన బాటలోనే నేడు కోట్లాది మంది మహిళలు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు.
ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ , ఫకీర్ , శ్రీనాథ్ , లింగిశెట్టి వెంకటేశ్వరరావు, కైలా శ్రీరాములు, రహమాత ,వేల్పుల సత్యనారాయణ , బోసి పాండురంగ గారు, రామక ృష గ, ఆలా నాగేశ్వరరావు, చెన్నారావు, మేడవరపు శ్రీనివాస రావు,నరదల మణికంఠ,బీసీ సంఘ నాయకుడు,మరియు మొదలయిన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు జన్మదిన వేడుకలు..

**- అలాగే దామోదర్ ప్రియ శిష్యులు కడుగట్టిన కాంగ్రెస్ వాది చిట్యాల మధు జన్మదిన వేడుకలు**

**-ఘనంగా ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు జన్మదిన వేడుకలు**

మేకార్తి దినపత్రిక జనవరి 3
జోగిపేట పట్టణంలో ఓ ప్రైవేటు ఆఫీస్ లో జన్మదిన వేడుకలు మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం గారి ఆధ్వర్యంలో జోగిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎంతో కష్టపడి పార్టీ కొరకు ఎంతో క ృషి చేస్తున్న తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడు వారిపై క ృపను ప్రసాదించాలని ఇలాంటిజన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఆయననిన్న రాత్రి పూల మాలలు శాలువతోఘనంగా బర్తడే కేకును కట్ చేయించారు.చిట్యాల మధును మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ తుపాకుల సునీల్ కుమార్,గొల్ల శరత్



బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలువల రాజు,కోషికే రాజశేఖర్, గుర్రపు క ృష?,ఆకుల నందు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆయనకు బర్త్డే విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్యాల మధు మాట్లాడుతూ నాపై ప్రేమ నమ్మకం ఉంచి ఇ%శీ%తమంది నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ ఆశీర్వాదలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా మీరు చూపించిన అభిమానం ఎన్నటికీ మరువలేనిది.అని ఆయన అన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన వెహికల్ ఇన్స్పెక్టర్,వెంకట పుల్లయ్య

మేకార్తి దినపత్రిక జనవరి 3
కూనవరం రోడ్డు నేషనల్ హైవ టూ వీలర్ హెల్మెట్ వినియోగం గురించి ఫోర్ వీలర్ సీటు బెల్టు గురించి వివరించడం జరిగినది మరియు టూవీలర్ వాహనదారులకు హెల్మెట్ ఉపయోగం గురించి అవగాహన కల్పించడం జరిగినది.అమ్మ జన్మనిస్తుంది హెల్మెట్



పునర్జన్మనిస్తుంది అనే నినాదంతో టూవీలర్ వాహనదారులకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

మేకార్తి దినపత్రిక జనవరి 3
ఝరాసంగం మండలంలోని కొల్లూర్ గ్రామంలో నూతనంగా ఎంపికైన సర్పంచ్ చింతల గట్టు శివరాజ్ గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. శివరాజ్ గారు మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలకు అన్ని విధాలుగా సహకరిస్తానని మరియు ఉపాధ్యాయుల పట్ల శ్రద్ధతో గ్రామంలోని ప్రతి విద్యార్థిని విద్యార్థుల పట్ల మంచి విద్యను అందించి భవితరాలకు ఉన్నత స్థాయిలో నిలపాలని కార్యక్రమం మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విఆర్ఎస్ యువ నాయకుడు

మేకార్తి దినపత్రిక జనవరి 3

జన భద్రత భద్రతకు అంకితభావంతో నిత్యం సేవలందిస్తున్న జరా సంఘం మండల సబ్ ఇన్స్పెక్టర్ గారికి మర్యాదపూర్వకంగా కలిసి ఏడాకులపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు రవి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నూతన సంవత్సరము%శీ% లో మండల ప్రజలకు సేవలందిస్తూ నిత్యం శాంతి భద్రతలను అదుపులో ఉంచి ఎన్నో విజయాలను అందుకోవాలని మనసారా కోరుకుంటూ ఎస్సై క్రాంతి పటేల్ కునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# శ్రావ్య ఫల పుష్పాలంకరణకు హాజరై ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకురాలు మడె పూరిమ




మేకార్తి దినపత్రిక జనవరి 3

ములుగు జిల్లా మంగపేట మండలం గంపగోని గూడెం గ్రామానికి చెందిన ఈసాల సమ్మయ్య సుబద్ర దంపతుల కుమార్తె శ్రావ్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మడె పూరి?మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్రేగా శ్రావ్యను ప్రేమతో అలంకరించి, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. శ్రావ్య నిండు నూరేళ్లు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆమె హ ృదయపూర్వకంగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో సున్నం విజయ, భవానీ చౌలం, పొలిశెటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీ ఓటర్ లిస్టు

- ఫోటో ఒకరిది పేరు మరొకరిది
- బూత్ స్థాయిలో సరైన ప్రక్రియ లేకుండానే పబ్లిష్ చేసిన మున్సిపల్ ఎన్నికల సిబ్బంది.
- చనిపోయిన వారికి కూడా లిస్టులో చేరిక ఒకే ఇంట్లో ఉన్న ఓటర్లకు రెండు వార్డులకు విభజన.






మేకార్తి దినపత్రిక జనవరి 3

మాజీ మున్సిపల్ చైర్మన్ వారిలోనే, 56 ఓట్లు ఒక్క పేజీలోనే తప్పులు తడకలు 16,000 పైచిలుకు ఉన్న ఓట్లలో ఎన్ని డబల్ నోట్లు ఉన్నాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ఇది ఇలా ఉంటే మన ఎలక్షన్ అధికారులు ఎటువంటి విభజన చేపట్టకుండా ఎలక్షన్ కమిషన్ నిబంధనను ఉల్లంగించి ఇకనైనా ఓటర్ లిస్టులోనే తిరిగి ఎలక్షన్స్ అధికారులు మున్సిపల్ అధికారులు సారి చేయాలనీ కోరుతున్న ప్రజలు స్థానికులు వెలవెల బోతున్నారు ఈ వ్యవహారం ఇలాగే ఉంటే రాబోయే ఎన్నికల్లో తప్పుడు ఓటింగ్ జరిగి ఎవరి ఓటు హక్కును ఎవరు ఉపయోగించుకుంటారు తెలియని దుస్థితిలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయాన్నీ కమిషనర్ కు స్పందన కోరగా అయన స్పందించాక పోవడం గమనార్హం.ఇకనైనా ఈ తప్పులను సారి చేసి పరదర్శకమైన ఓటర్ లిస్టును పదార్షకంగా ఉండాలని అందోల్ జోగిపేట్ మున్సిపల్ ప్రజలు కొరోతున్నారు.

# పి. ఆర్. టి.యు. ఎస్.వట్పల్లి మండల శాఖ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక జనవరి 3

పీ.ఆర్.టి.యూ టి.ఎస్ వట్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి శ్రీ రంజిత్ కుమార్ సార్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ "ఉపాధ్యాయ సంఘాలు విద్యా వ్యవస్థ అభివ ృద్ధికి కీలకమైనవి. పీ.ఆర్.టి.యూ టి.ఎస్ వంటి సంఘాలు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం క ృషి చేయడం అభినందనీయం" అని అన్నారు. మండల శాఖ అధ్యక్షులు శ్రీ దిగంబర్ సార్ "ఉపాధ్యాయుల ఐక్యతతోనే విద్యా రంగంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయి" అని పేర్కొనగా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ టీ. నర్సింలు "ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ శ్రీ స్టీవెన్ , శ్రీ శ్రీనివాస్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సిద్ధేశ్వర్ , రాష్ట్ర అసోసియేట్ శ్రీ మురళీధర్ , మండల బాధ్యులు శివ గారు, నాగయ్య సార్ , శ్రీ సంగ్రామ్ సార్ , శ్రీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొనగా, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# కొత్తగూడెం ఏరియ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులపై ప్రత్యేక చొరవ

మేకార్తి దినపత్రిక జనవరి 3

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం, జిఎం యొక్క ప్రత్యేక చొరవతో కొత్తగూడెం ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్ గనులలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తప్పనిసరిగా సిఎంపిఎఫ్ / ఈపీఎఫ్ నెంబర్ కలిగి ఉండి వారి నెలసరి జీతం నుండి సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమౌంట్ రికవరీలపై దశలవారీగా సంబంధిత అధికారులతో సిఎంపిఎఫ్ అధికారులతో రివ్యూ మీటింగ్ ను కండక్ట్ చేసి కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా నెలసరి జీతం (సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమౌంట్ రికవరీ) అయి వచ్చేలా చేపట్టడం జరిగింది.తద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా మార్చి 2024 వరకు సీఎంపిఎఫ్ రికవరీ అమౌంట్ తెలియజేయు స్లిప్పులను నూతన సంవత్సర వేడుకలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. అలాగే 2025 సంవత్సరంలో రికవరీ అయినా అమౌంట్ వివరాలను తెలియజేసిన స్లిప్పులను కూడా త్వరితగతిన పంపిణీ చేయుటకు కావలసిన వివరములను సీఎంపీఎఫ్ అధికారులతో చర్చలు జరపడం ద్వారా వీలైనంత తొందరలో మార్చ్/ 2025 వరకు రికవరీ అయిన సీఎంపిఎఫ్ అమౌంట్ వివరములు తెలియజేసే సీఎంపిఎఫ్ స్లిప్ లను ఇవ్వడం జరుగుతుంది మరియు రెగ్యులర్ ఉద్యోగులకు సమానంగా సిఎంపీఎఫ్ సి-కేర్ ఆన్లైన్ పోర్టల్ లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా తమ సమస్సరాంతర బ్యాలెన్స్ను చూసుకోవడానికి కాంట్రాక్టు ఉద్యోగుల మాస్టర్ డేటా పొందుపరచడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై ప్రాణాలు కోల్పోయినట్లయితే వారికి తప్పనిసరిగా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ అయ్యేలా ప్రతి ఒక్కరికి హెచ్డిఎఫ్సి బ్యాంక్ నందు ఖాతా కలిగి ఉండేలా చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన ఈఎస్ఐ సౌకర్యం పై అవగాహన సదస్సు మరియు సభ్యత్వ రిజిస్ట్రేషన్ లను కొత్తగూడెం ఏరియాలోని 10 మంది అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను కలిగి 21వేల నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి ఉన్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యొక్క కాంట్రాక్టర్లను కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అలాగే వారికి సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బందితో ఈఎస్ఐ సౌకర్యము పై అవగాహన సదస్సును తేదీ.08. అక్టోబర్ .2025 %ు% 09. అక్టోబర్ 2025 లలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్, కానారేన్స్ హల్ నందు ఈఎస్ఐసి అధికార బ ృందం హైదరాబాద్ వారిచే అవగాహన సదస్సుతో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్క కాంట్రాక్టు తన దగ్గర పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగి ఈఎస్ఐ సౌకర్యాన్ని లబ్ధి పొందేలా చర్యలు చేపట్టారు. తద్వారా సింగరేణి సంస్థల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల శ్రేయస్సును ద



ృష్టిలో ఉంచుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి అడుగుగా ఈఎస్ఐ (ఉద్యోగుల రాష్ట్ర భద్రతా బీమా) సౌకర్యాన్ని అందించేందుకు సింగరేణి యాజమాన్యం వారు ఈ అవగాహన తన ఏర్పాటు చేశారని ఈ సౌకర్యం కేవలం కార్మికులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకూ వర్తించనుందని, దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు మెడికల్ సౌకర్యాలు పొందగలుగుతారని తెలియజేసారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

మేకార్తి దినపత్రిక జనవరి 3

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న పని తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం గిద్ద గ్రామంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు చేపడుతున్న చర్యలను ఆయన



గమనించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తిగా తొలగించాలని, గ్రామంలో పరిశు భ్రమైన వాతావరణం ఉండేలా నిరంతరం శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపుతో పాటు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ,ఆర్.డి.ఓ. వీణ, తహసిల్దార్ ఉమలత, డి.పి.ఓ. డి.ఏం సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్

మేకార్తి దినపత్రిక జనవరి 3

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ విమర్శించారు. ఎన్ని కలపై చూపుతున్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం చూపడం లేదని, ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగం సమస్యలతో సతమతమవుతోందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాల ద్వారా విద్యార్థుల హక్కులు సాధిస్తామని హెచ్చరించారు.శుక్రవారం హుజురాబాద్ మండల ఏఐఎస్ఎఫ్ మహాసభ కేశబోయిన రాము యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామారపు వెంకటేష్ మాట్లాడుతూ. అధికారంలోకి వస్తే విద్యారంగ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా విద్యారంగంలో ఆశించిన మార్పులు కనిపించడం లేదన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేవని, బీసీ సంక్షేమ హాస్టళ్లు, బాలికల హాస్టళ్లు శిథిలావస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటికి సొంత భవనాలు నిర్మించడంతో పాటు నూతన గ్రంథాలయాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందాల పోటీలు, ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం, పేద విద్యార్థులు నివసించే ప్రభుత్వ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలకు మాత్రం ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యతిరేక విధానాలను విరమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు.మరో రెండు నెలల్లో వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, ఇందుకు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా బండి నిఖిల్, కార్యదర్శిగా రాపేళ్ళి రోహిత్, ఉపాధ్యక్షుడిగా కడారి శివాజీ, సహాయ కార్యదర్శిగా కయితాల అవినాష్, కోశాధికారిగా చిన్నోజు రాధాక ృష? ఎన్నికయ్యారు. సభ్యులుగా రషద్ బాబా, లక్ష్మణ్, అంజీ, హర్షిత్, వరుణ్, రాము, ఎండీ రెజ్వీన్, శ్రవణ్, శివా, సాయి చరణ్ ఎంపికయ్యారు.




# మరణానంతరం దేహదానం

- ఆదర్శంగా నిలిచిన ప్రధానోపాధ్యాయుడు
- వైద్య శాస్త్ర పురోగతి కోసమే ఈ నిరయమన్న క ృషకుమార్.. మద్దతుగా భార్య ఆశాజ్యోతి
- కలింగ క ృషకుమార్, ఆశాజ్యోతి


మేకార్తి దినపత్రిక జనవరి 3

మా.మరణం తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలన్న ఉన్నత ఆశయంతో సంగారెడ్డికి చెందిన ఓ దంపతులు తమ దేహాలను, అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. సంగారెడ్డి పట్టణంలోని బాలాజీనగర్కు చెందిన కలింగ క ృష?కుమార్ ప్రస్తుతం జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. తన మరణానంతరం శరీరాన్ని దహనం లేదా ఖననం వంటి సంప్రదా యాలకు పరిమితం చేయకుండా, వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం, మాన వాళి ప్రయోజనాల కోసం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించా లని ఆయన నిర?యించుకున్నారు. ఈ నిర?యానికి ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు పూర్తి అంగీకారం తెలిపారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, స్వఛరే దంగా తన దేహాన్ని పరిశోధనలకు దానం చేస్తున్నట్లు క ృష?కుమార్ ప్రకటిం చారు. తన భర్త తీసుకున్న గొప్ప నిర?యానికి ప్రభావితమైన ఆయన భార్య, రాయికోడ్ తహసీల్దార్ కె. ఆశాజ్యోతి కూడా తాను మరణించిన తర్వాత అవ యవ దానం చేయాలని నిశ్చయించుకున్నారు. సమాజహితం కోరి ఈ దంప తులు తీసుకున్న నిర?యంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.




కలింగ కృష్ణకుమార్, ఆశాజ్యోతి

# సంక్రాంతి బరిలో మాస్ మహారాజా.. హుషారెత్తిస్తున్న 'వామ్మో.. వాయ్యో..' సాంగ్



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. క్లాస్ చిత్రాల దర్శకుడు కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మేకర్స్ తాజాగా ఈ సినిమాలోని 'వామ్మో.. వాయ్యో..' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియా తనదైన మాస్ బీట్స్‌తో స్వరపరిచిన ఈ పాటకు దేవ్ పవార్ సాహిత్యం అందించగా, స్వాతిరెడ్డి తన గాత్రంతో పాటకు మరింత హుషారుని తీసుకువచ్చారు. రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రం కిషోర్ తిరుమల మార్కు ఎమోషన్స్‌తో పాటు, రవితేజ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా సాగే పక్కా కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.



# 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ డేట్ ఫిక్స్..


మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12, 2026న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# ఆది సాయికుమార్‌కు పెద్ద హిట్.. వారం రోజుల్లోనే..

హిట్టు కోసం ఏళ్లతరబడి ఎదురుచూస్తున్నాడు హీరో ఆది సాయికుమార్. తన కంటే ఎక్కువగా అతడి తండ్రి, నటుడు సాయికుమార్ నిరీక్షిస్తున్నాడు. వీరి ఎదురుచూపులకు తెరదించుతూ 2025 ముగింపులో భారీ విజయం సొంతమైంది. శంబాల సినిమాతో ఆది హిట్టు కొట్టాడు. తండ్రి సినీ జర్నీ మొదలై 50 ఏళ్లు పూర్తయిన సమయంలో ఈ సక్సెస్ రావడం మరింత విశేషం!

**వారం రోజుల్లోనే అన్ని కోట్లా?**

శంబాల విషయానికి వస్తే ఆది హీరోగా, అర్చన్ అయ్యర్ హీరోయిన్‌గా నటించారు. యుగంధర్ ముని దర్శకత్వం వహించగా మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మించారు. ఈ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ మూవీ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేవలం వారం రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.16.20 కోట్లు రాబట్టింది. ఇప్పటికీ థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. శంబాల సక్సెస్‌తో ఆదికి మంచి బూస్ట్ దొరికినట్లయింది!




# దళపతి క్రేజ్.. అడ్వాన్స్ బుకింగ్స్‌లో 'జన నాయగన్' రికార్డులు



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తన సినీ ప్రస్థానానికి వీడ్కోలు పలుకుతూ నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'. ఈ సినిమా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా జనవరి 9, 2026న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఓవర్సీస్ మార్కెట్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ సునామీ సృష్టిస్తున్నాయి. కేవలం విదేశీ బుకింగ్స్ ద్వారానే ఈ చిత్రం ఇప్పటివరకు రూ.15 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఇది విజయ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్‌గా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా ఈ సినిమా నందమూరి బాలకృష్ణ సూపర్ హిట్ చిత్రం 'భగవంత్ కేసరి'కి రీమేక్ అనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై స్పందించిన దర్శకుడు హెచ్.వినోద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను ఈ వార్తలను ధ్రువీకరించను.. అలాగని కొట్టిపారేయను. ఇది కేవలం ఒక రీమేకా లేదా ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తి పొందిందా అనేది పక్కన పెట్టండి. ఇది పక్కా 'దళపతి' మూవీ. ప్రేక్షకులు ఆందోళన చెందకుండా థియేటర్లకు వచ్చి సినిమాను ఆస్వాదించండి" అని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చుట్టూ ఉన్న సస్పెన్స్‌కు తెరదించుతూ చిత్ర బృందం రేపు (జనవరి 3) అధికారిక ట్రైలర్‌ను విడుదల చేయబోతోంది. ఈ ట్రైలర్ ద్వారా కథపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.



## గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ప్రేమకథ.. టీజర్ రిలీజ్

ఆల్బమ్ సాంగ్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్.. 'మేమ్ ఫేమస్' సినిమాతో హీరో, దర్శకుడిగా హిట్ అందుకున్నాడు. దాదాపు రెండేళ్ల తర్వాత ఇప్పుడు 'గోదారి గట్టుపైన' అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రిలీజ్ ఎప్పుడనేది ఇప్పుడు వెల్లడించలేదు కానీ తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. గోదావరి బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఓ క్యూట్ ప్రేమకథ ఇదని తెలుస్తోంది. దీనికి తోడు ఫ్రెండ్స్ గ్యాంగ్‌తో చేసే కామెడీ ఉండనే ఉందని టీజర్‌తో క్లారిటీ ఇచ్చారు. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ హీరోహీరోయిన్లు కాగా సుదర్శన్, రాజ్ కసిరెడ్డి లాంటి కమెడియన్స్ ఉన్నారు. బహుశా వేసవిలో థియేటర్లలో రిలీజ్ చేస్తారేమో? అప్పట్లో షార్ట్ ఫిల్మ్స్ తీసి పేరు తెచ్చుకున్న సుభాష్ చంద్ర.. ఈ చిత్రంతో సినిమా దర్శకుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.

# టాలీవుడ్ సైకలాజికల్ థ్రిల్లర్.. రిలీజ్ ఎప్పుడంటే?

వెంకటేశ్ పట్నాలా స్వీయ దర్శకత్వంలో వస్తోన్న చిత్రం ఆల్ఫా రిడంప్షన్. తానే హీరోగా నటిస్తూ పట్నాలా ఫిల్మ్స్ బ్యానర్‌లో ఈ మూవీని నిర్మించారు. విభిన్న కథా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాగా వస్తోన్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని జనవరి 3న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ చిత్రాన్ని సైకలాజికల్ యాక్షన్ డ్రామాగా రూపొందించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ మూవీ కథేంటో అర్థమవుతోంది. రెగ్యులర్ యాక్షన్ సినిమాలకు భిన్నంగా తెరకెక్కించారు. మనిషిలోని భావోద్వేగాలను, ప్రాయశ్చిత్తాన్ని చూపే సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాకు భువన్, మార్టిన్ సంగీతమందించారు.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com